తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శుక్రవారం

14 నవంబర్ 2025

పేజీలు : 8



## కార్మికులకు ఇచ్చిన హామీమేరకు సమస్యలు పరిష్కరిస్తాం..

### ○ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య..




గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యం దృష్టికి తీసుకెల్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు.గురువారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి లో గత ఆరేడు సంవత్సరాలుగా స్ట్రక్చర్ సమావేశాలు జరుగక కార్మికుల సమస్యలు పరిష్కారం కాక పెండింగ్‌లో ఉన్నాయన్నారు.వాటిని పరిష్కరించే దిశగా ఏఐటియుసి యాజమాన్యంతో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో చర్చించి కొన్ని సమస్యల్ని పరిష్కరించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా స్వంత ఇంటి పథకం అమలు కోసం యాజమాన్యం ఏర్పాటు చేసిన అధికారిక కమిటీ లో యూనియన్ సభ్యులను తీసుకుని విధివిధానాలను ఖరారు చేసి అమలు చేసేందుకు యాజమాన్యం ఇటివలే జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో అంగీకరించిందని ఆయన తెలిపారు.అదేవిధంగా సింగరేణి లో మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్స్, సూపర్‌వైజర్‌లను సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు.అదేవిధంగా గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన మెడికల్ బోర్డు ను నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు.సింగరేణిలో గత కొన్ని నెలలుగా మెడికల్ ఫిట్ ఐన కార్మికుల పిల్లలకు ఉద్యోగ నియామక పత్రాలు ఇవ్వలేదని వారికి ఈ నెల 16న కొత్తగూడెంలో ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు.ఇటివలే క్రమ శిక్షణ చర్యల కింద యాజమాన్యం జారీ చేసిన 150 మస్టర్ల సర్క్యులర్‌ను అమలు చేయడం లో కార్మికులపై ఒత్తిడి చేయమని యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు.
డిస్మిస్ ఐన కార్మికులకు ఒకసారి అవకాశం ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు.సీనియర్ మైనింగ్ స్టాఫ్‌కు ఏ గ్రేడ్‌లో ఉన్న వారికి ఎగ్జిక్యూటివ్‌లుగా ఈవన్ గ్రేడ్ ప్రమోషన్ ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించిందని ఆయన తెలిపారు.కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం నిర్వహించే స్ట్రక్చర్ సమావేశాల్లో ఒక పద్ధతి ప్రకారం గా మాట్లాడడం జరుగుతుందని, ఒకేసారి అన్ని సమస్యలు పరిష్కారం కావని, ప్రతిసారి జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో పది డిమాండ్‌లు పెడితే మూడు నాలుగు డిమాండ్లను యాజమాన్యం ఒప్పుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం లో కృషి చేస్తున్నప్పటికీ ని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేస్తూ కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తూ మోసం చేస్తున్నారని ఆయన అన్నారు, అటువంటి సంఘాల మాటలు కార్మికులు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ఏఐటియుసి కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాడుతుందని, సంస్థ పరిరక్షణ కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లాగౌడ్, వై.వి.రావు, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బెల్ట్‌షాపులు..పర్మిట్ రూములపై చర్యలు తీసుకోండి..

### - ఎక్సైజ్ సీఐకి వినతిపత్రం ఇచ్చిన బీఆర్ఎస్ యువజన నాయకులు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నూతన వైన్‌షాపులు ఏర్పాటు చేయడానికి టెండర్లు ఖరారు అయ్యాయి. డిసెంబర్ 1వ తేదీ నుంచి నూతన షాపులు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా ప్రస్తుతం వైన్‌షాపులతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను భవిష్యత్లో ఎదురుకాకుండా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని గురువారం బిఆర్ఎస్ యువజన సంఘం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఎక్సైజ్ అధికారులను కోరారు.ఎక్సైజ్ చట్టం 2012 రూల్ నెం.24,25 ప్రకారం ప్రస్తుతం వైన్ షాపులకు అనుబంధం ఉన్న పర్మిట్ రూమ్‌లను కొనసాగిస్తున్నారు.కానీ ఇవేవి నిబంధనల ప్రకారం కొనసాగడం లేదు.ఆహార పదార్థాలు విక్రయించకూడదని నిబంధన ఉన్నా అన్నీ పర్మిట్ రూమ్లలో కిచెన్ నిర్వహిస్తున్నారు.అలాగే ఎక్సైజ్ శాఖ గోదావరిఖని సర్కిల్ పరిధిలో ఉన్న పట్టణాలు, గ్రామాల్లో విచ్చల విడిగా బెల్ట్‌షాపులు కొనసాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దారిన వెళ్లే వారిపై అకారణంగా దాడులకు పాల్పడుతున్నారు. రోడ్లపై మద్యం సీసాలు పగుల గొడుతూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నారు. యువత భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు.ఇదంతా కేవలం బెల్ట్ షాపుల నిర్వహణతోనే కొనసాగుతున్నది. బెల్ట్‌షాపుల కట్టడితో ఇలాంటి అరాచకాలు 90శాతం వరకు తగ్గే అవకాశం ఉన్నది.ఈ కార్యక్రమంలో మడిశెట్టి రవి,ఎండి, అతారుద్దీన్, బోట్ల పోషం,ఉదయ్, శ్రీనివాస్, యువరాజ్, గిరీష్, సచిన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రాక

### ○ సహకార వారోత్సవాలను విజయవంతం చేయండి

### ○ సంఘ సీఈవో బూర్గు సంతోష్





**సుల్తానాబాద్,నవంబర్ 13 (జనంసాక్షి) :**
సహకార సంఘ వారోత్సవాలలో భాగంగా నేడు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఉదయం 11 గంటలకు ప్రాథమిక పరపతి సహకార సంఘం సుల్తానాబాద్ లో నిర్వహించే సహకార వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ప్రాథమిక పరపతి సహకార సంఘం సుల్తానాబాద్ సీఈఓ బూర్గు సంతోష్ తెలిపారు.సహకార వారోత్సవాల్లో భాగంగా, జెండా ఆవిష్కరణ అనంతరం, ఆయిల్ ఫాం సాగు విస్తరణ పై సింగిల్విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగే అవగాహన సదస్సు లో పాల్గొంటారని, సంఘ పరిధిలోని రైతులు, మహిళ రైతులు, హాజరై విజయవంతం చేయాలని బూర్గు సంతోష్ కోరారు.

## ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన నా రెడ్డి మోహన్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి)**
ప్రభుత్వ సలహాదారు బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డిని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాలని, అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అండగా ఉండాలని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని, అధిష్టానం గుర్తిస్తుందని సూచించినట్లు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కేంద్ర హెూం శాఖ సహా మంత్రి బండి సంజయ్

**ముస్తాబాద్ నవంబర్ 13 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండలం రామలక్ష్మి పల్లె మాజీ సర్పంచ్ దమ్మ రవీందర్ రెడ్డి భాగ్యమ్మ దంపతుల పెద్దకూతురు పుష్మారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొన్న కేంద్ర హెూంశాఖ సహా శాఖ మంత్రి బండి సంజయ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనమేని చక్రధర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డమాని గోపి, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, బిసి స్టడీ డైరెక్టర్ జిల్లా వెంకటస్వామి, వివిధ పార్టీ నాయకులు, సిరిసిల్ల జిల్లా మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బీసీ ధర్మ పోరాట దీక్షకు అంబేద్కర్ సంఘం మద్దతు



**కామారెడ్డి జిల్లా ప్రతినిది నవంబర్ 13 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా కేంద్రం లోనీ నిజాం సాగర్ చౌరస్తా లో గురువారం చేపట్టిన 42 రిజర్వేషన్ బీసీ ధర్మ నిరహా దీక్షకు మద్దతు తెలిపిన అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తొల్ల గంగారాం. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్ పెంచాలని పార్లమెంట్ లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు, నిర్వహిస్తామని, కేంద్ర మంత్రులు, ఎంపీ ల, ఎంఎల్ఏ ల ఇల్లు ముట్టడీలు చేపడుతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు సప. శివరాములు,అంబేద్కర్ సంఘం ప్రతినిధులు లేగ్గేల.రాజు,కుంబల లక్ష్మణ్ యాదవ్,యూత్ అధ్యక్షులు నాగరాజు, రజక సంఘం జిల్లా అధ్యక్షులు రాజయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, వెంకట్ గౌడ్, వడ్ల సాయి కృష్ణ, బీసీ సంఘం నాయకులు సాప శివ రాములు, అంబేద్కర్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లయ్య బీసీ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీకి కవుల ఘన నివాళి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి)** లోక కవి అందెశ్రీ జీవితం కవులనాదరికి ఆదర్శమని ప్రముఖ వ్యాఖ్యాత అంబీర్ మనోహర్ అన్నారు.తెరవే కామారెడ్డి జిల్లా ఆధ్వర్యం లో లోక కవి అందె శ్రీ సంస్మరణ సభ ను నిర్వహించారు.ప్రకృతి. ఆలోచన ప్రజల జీవితాలను చదివి లోక కవి గా అందెశ్రీ పేరు గాంచారని అన్నారు.ఈ సందర్భం గా అందెశ్రీ రాసిన పాటలను కవిత్వాన్ని చదివారు ఈ కార్యక్రమం లో కవితలను చదివారు. గంగాప్రసాద్,మోహన్‌రాజ్,రామచంద్రం,నాగభూషణం,పీతాంబర్,తిరుపతి,చంద్రకాంత్,సంగా గౌడ్,శ్రీనివాస్,వెంకటి,తదితరులు పాల్గొన్నారు,

## నూతన మండల అధికారులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో నూతన ఎంపీడీవో ప్రియాంక, ఎంపీవో సౌమ్య లతో పాటు డీ. పీవో వీరబుచ్చయ్య లకు కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు, దాసరి గట్టయ్య, కిషన్ రెడ్డి, సయ్యద్ ఇక్బాల్, అబ్దుల్ రఫీక్, గడప కృష్ణ మూర్తి, మల్యాల తిరుపతి, అంబీర్ శ్రీనివాస్, ముస్తాక్, మల్యాల మహేష్ గౌడ్, లషి మ్రరాజాం, కుక్క రవి,చాట్ల రఫీక్ సోహెల్, అరెల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం




**కథలాపూర్, నవంబర్ 13 (జనం సాక్షి)** కథలాపూర్ మండలంలోని బొమ్మెన గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కథలాపూర్ ఆధ్వర్యంలో రేకుర్తి ఐ హాస్పిటల్ వారిచే 80 మందిని పరీక్షించి కంటి శుక్లాలు ఉన్నవారిని గుర్తించి 35 మందిని ఆపరేషన్ల నిమిత్తం రేకుర్తి ఐ హాస్పిటల్ కు తీసుకు వెళ్లడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రిజీయన్ చైర్మన్ గుంటుక సురేష్ బాబు లైన్స్ క్లబ్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి జవిడి ప్రతాపరెడ్డి క్యాషియర్ పిడుగు ప్రసాద్ రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు పిడుగు సంజీవరెడ్డి కొమ్ముల కిషన్ రెడ్డి తలల్ల పెల్లి సతీష్ గౌడ్ ముసుకు శ్రీనివాస్ రెడ్డి పుంద్ర జనార్దన్ రెడ్డి గడ్డం దూలూరు అరిసెల రాజు ఆర్ ఎంపీ డాక్టర్స్ లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## మానసిక సమస్యలపై, మాదకద్రవ్యాల నిరోధం పై విద్యార్థులకు అవగాహన సదస్సు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి)** కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మానసిక సమస్యలపై,మాదక ద్రవాల వినియోగ ప్రభావంపై గురువారం వైద్య ఆరోగ్య,ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు గంగా కిషన్ తెలిపారు.ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ మాట్లాడుతూ.ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం బేధాలను, చికిత్స విధానాలను తెలియ జేస్తూ విద్యార్థులకు టీనేజ్ వయస్సులో వచ్చే అవరోధాలను కూలంకుశంగా వివరించారు. ప్రణాళిక బద్ధంగా విద్యార్థులు తమ చదువును కొనసాగించి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, విద్యార్థులకు సూచించారు. ప్రపంచంలో ఎక్కువమంది టీనేజీ యువత రోడ్డు ప్రమాదాలతో మరణిస్తూ మొదటి స్థానంలో ఉండగా, డిప్రెషన్ బారిన పడి ఒంటరితనానికి లోనై ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలతో మరణిస్తున్నారని తెలిపారు. మానసిక సమస్యలను ఎదుర్కోలేక చాలామంది యువత ముఖ్యంగా విద్యార్థులు చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు మొబైల్ వినియోగానికి, నిద్రలేమికి గురవుతున్నారని, తెలిపారు. విద్యార్థులకు గాని వారి కుటుంబ సభ్యులకు గానీ మానసిక సమస్యలు తలెత్తితే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో మానసిక వైద్యులను సంప్రదించాలని లేనియెడల టెలి మానస్ ఉచిత టోల్ ఫ్రీ 14416 ను సంప్రదించాలని సూచించారు.ఎక్సైజ్ ఎస్సై విక్రమ్ మాట్లాడుతూ.టీనేజీ లో విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, అటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కామారెడ్డి చుట్టుపక్కల గ్రామాల్లో సైతం డ్రగ్స్ బారినపడి చాలామంది యువత మానసిక సమస్యలకు గురయ్యారని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు విషయాలు తెలిసినా, డ్రగ్స్ సమస్యల నుండి దూరం కావడానికి చికిత్స తీసుకోవాలన్న సమాచారాన్ని 14446 కు తెలియజేయాలని వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల నిరోధానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గంగాకిషన్, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్ కుమార్, ఉపాధ్యాయులు శ్రీశైలం, రమేష్, పోలీసు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 15న ముగింపు ఉత్సవాలు




కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి) కామారెడ్డి జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ. సీపీఐ. కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ మాట్లాడుతూ. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు ముగింపు ఉత్సవాలు ఈనెల 15వ తేదీ నుండి ఉదయం 11 గంటలకు బాసర నుండి ప్రారంభమై. నిజాంబాద్ మీదుగా కామారెడ్డి కేంద్రానికి 15వ తేదీ 5 గంటల 30 నిమిషములకు కొత్త బస్టాండ్ వద్ద బహిరంగ సభ ఉంటుందని ఆయన అన్నారు. భారతదేశం గడ్డపైన సిపిఐ వందేళ్లు ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి సిపిఐ. జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ. ఎస్ డి. వలివుల్లా ఖాద్రి. ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మరియు నరేంద్ర ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కోశాధికారి మరియు కళాబృందం పాల్గొంటుందని ఆయన అన్నారు అదేవిధంగా సిపిఐ గ్రామ మండల జిల్లా స్థాయి కార్యకర్తలు పాల్గొని భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలను పాల్గొనాలని అట్లాగే డిసెంబర్ లో 25న ఖమ్మంలో లక్షలాదిమందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు వారన్నారు మరియు 40 దేశాల కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరవుతారని కావున 15వ తేదీన ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు మేధావులు విద్యార్థి సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని విప్లవ అభినందనలతో తెలియజేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎల్ దశరథ్, సిపిఐ జిల్లా నాయకులు. రాజమణి. బత్తులకుమార్, పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్యాలయంలో రైతులకు పిఎస్‌బి అందుబాటులో



**కథలాపూర్ నవంబర్ 13 (జనం సాక్షి)** కథలాపూర్ మండలం లోని రైతులకు తెలియజేయునది ఏమనగా కథలాపూర్ మండలం వ్యవసాయ అధికారి కార్యాలయంలో పి ఎస్ బి (ఫాస్ఫరస్ శాల్యూ బైలాజింగు బ్యాక్టీరియా) బాస్వరపు జీవన ఎరువు ప్యాకెట్లు కలవు. ఇది అన్ని రకాల పంటలకు ఉపయోగించవచ్చు. ఈ ఎరువులను పంటలకు వేసినప్పుడు భూమిలో దాదాపు 60% వరకు మొక్కలు గ్రహించుటకు వీలు లేకుండా ఉంటుంది.అలాంటి సమయంలో ఈ పి ఎస్ బి జీవన ఎరువును ఉపయోగించడం వలన అది భూమిలో ఉన్న బస్వారాంను కరిగించి మొక్కలకు అందిస్తుంది.ఈ పి ఎస్ బి ని మూడు కేజీల కల్పరు పొడిని 100 కేజీల మాగిన పశువుల ఎరువుతో కలిపి ఆఖరి దుక్కిలో తేమ ఉన్నప్పుడు కలిపి దున్నుకోవాలి ఇట్టి జీవన ఎరువులను రైతు సోదరులు సక్రమంగా వినియోగించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కే. యోగిత తెలియజేశారు.

## రైతు ఉత్పత్తిధారుల సంస్థల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి)** కామారెడ్డి పట్టణంలోని అమృత గ్రాండ్ హొటల్‌లో గురువారం రైతు ఉత్పత్తిదారుల సంస్థల వ్యాపార వైవిధ్యీకరణ మరియు సామర్థ్య నిర్మాణ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, కామన్ సర్వీస్ సెంటర్లు వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను రైతులు ,సహకార సంస్థలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత షేర్ క్యాపిటల్ మరియు మేనేజ్‌మెంట్ ఖర్చుల నిధులను సమర్థంగా వినియోగించుకుని ఎఫ్ పి ఓ ల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఐ సి ఎం డైరెక్టర్ గణేశన్. ఎన్సీడీసీ రీజినల్ డైరెక్టర్ సర్దూల్, కామారెడ్డి జిల్లా సహకార అధికారి, అలాగే ఐ సి ఎం ఎన్సీడీసీ అధికారులు, ఎంపిక చేయబడిన పిఏసిఎస్ సంస్థల అధ్యక్షులు, డైరెక్టర్లు ఎఫ్ బి ఓ ప్రతినిధులు పాల్గొన్నారు.



## సప్త హారతి గిరి ప్రదక్షిణకు వినయ్ రెడ్డికి ఆహ్వానం



**ఆర్మూర్,నవంబర్ 13(జనంసాక్షి):**శ్రీ నవనాథ సిద్దేశ్వర స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు సప్త హారతి గిరి ప్రదక్షిణకు ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డిని రావాల్సిందిగా ఆహ్వాన ప్రతిని గురువారం అందించారు. శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగే సప్త హారతి గిరి ప్రదక్షిణకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఉత్సవ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్,పట్టణ అధ్యక్షుడు సాయి బాబా గౌడ్,ఉత్సవ కమిటీ సభ్యులు జిమ్మి రవి,భారత్ గ్యాస్ సుమన్,రామ,ప్రశాంత్,సతీష్,బట్టు శంకర్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి)**
కామారెడ్డి పట్టణం లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయములో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను దాదాపు 30 లక్షల రూపాయలు లబ్దిదారులకు గురువారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోనీ పలు గ్రామాలలోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు .అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు.
పేదలకు సహాయంగా అండగా. నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందించామని,ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నామని,రుణమాఫీ చేసి చూపించాం రైతు భరోసా అందిస్తున్నామన్నారు.భూభారతి ద్వారా రైతుల సమస్యలుశాశ్వతంగా తొలిగిపోతాయి అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై డిపిఓ సమీక్ష




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి పన్ను వసూలు, పారిశుద్ధ్యం, నర్సరీలు, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, సెగ్రిగేషన్ షెడ్ లు, ఇతర అంశముల పై జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రియాంక, ఎంపీఓ సౌమ్య, ఏపీవో లావణ్య, సీనియర్ సహాయకులు వంశీ కృష్ణ, కార్యదర్శులు మారుతి, రామ్ మోహన్, అమల, ఝాన్సీ, అమీనా, ప్రవళిక పాల్గొన్నారు.



## రిజిస్ట్రేషన్ లేకుండా నడుపుతున్న క్లినిక్‌ను తనకి చేసిన డిప్యూటీ డిఎంహెచ్ ఓ

**జమ్మికుంట, నవంబర్ 13 (జనం సాక్షి):**జమ్మికుంట పట్టణంలో సెరా లైఫ్ అనే పేరుతో నడుస్తున్న క్లినిక్ ను గురువారం హుజురాబాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీ లో భాగంగా ఎటువంటి రిజిస్ట్రేషన్ లేకుండా క్లినిక్ నడుపుతున్నారని చట్టపరంగా రిజిస్ట్రేషన్ చేసుకొని క్లినిక్ ను నడుపుకోవాలని రిజిస్ట్రేషన్ వచ్చే వరకు క్లినిక్ ను మూసివేయాలని క్లినిక్ ను నడుపుతున్న వ్యక్తికి సూచించారు .ప్రజలు ఎవరైనా అర్హత గల వైద్యులచే వైద్యం చేయించుకోవాలని అర్హత లేని వైద్యులచే వైద్యం చేసుకోవద్దని ప్రజలందరూ ప్రభుత్వ వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాజేందర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజు,సిబ్బంది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిది నవంబర్ 13 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం ఎల్లారాం గ్రామం లో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.గురువారం లింగంపేట మండలం ఎల్లరాం గ్రామం లో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా వరి ధాన్యాన్ని హమాలీలు సంచులలో నింపి ప్యాక్ చేస్తున్న తీరును స్వయంగా దగ్గరుండి పరిశీలించారు.ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ ఎక్కడి నుండి వచ్చారు అని అడిగి తెలుసుకొని త్వరగా వడ్లను సంచుల్లో నింపి త్వరగా లారీ లలో లోడ్ చేయాలనీ, త్వరితగతిన పూర్తి చేయాలని, ట్యాబ్ ఎంట్రీ లు అవుతున్నాయా, పెమెంట్ కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



జమ్మికుంట, నవంబర్ 13 (జనం సాక్షి): కరీంనగర్ రీజినల్ విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లొ సీఐలు వరుణ్, అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో వారు పలు రికార్డులతోపాటు వ్యాపార లావాదేవీలు, ట్రేడింగ్ కు సంబంధించిన వివరాలను పరిశీలించారు. కొన్నేళ్లుగా జరిగిన లావాదేవీలు, రికార్డులకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలిస్తున్నట్లు సీఐలు తెలిపారు.

## నాగం పేట పాఠశాలను జిల్లా విద్యాధికారి తనిఖీ

**గంభీరావుపేట నవంబర్ 13 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నాగం పేట పాఠశాలను జిల్లా విద్యాధికారి జెడ్ పి హెచ్ ఎస్ అకస్మాత్తుగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ లో భాగంగా రికార్డులు అన్ని పరిశీలించారు. టీచర్ డైరీ, యూనిట్ ప్లాన్ చూడడం జరిగింది. అటెండెన్స్ రిజిస్టర్ లీవ్ అకౌంట్ రిజిస్టర్ స్టూడెంట్ ,రిజిస్టర్ పరిశీలించారు .తర్వాత మధ్యాహ్న భోజనము కూడా పరిశీలించడం జరిగింది.

## అక్రమ మడిగేల నిర్మాణాల పరిశీలన




**ఆర్మూర్,నవంబర్ 13 (జనంసాక్షి)** :ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి లోని గోవింద్ పెట్ కు వెళ్లే చౌరస్తా వద్ద మొదటి అంతస్తులో నిర్మించిన మూడు అక్రమ మడిగెల నిర్మాణాలను టిపిపిఓ మల్లికార్జున్ గురువారం పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ రాజు, టౌన్ ప్లానింగ్ అధికారి ఆంజనేయులు ఆదేశాల మేరకు టిపిపిఓ మల్లికార్జున్ అక్రమ మడిగెలను పరిశీలించారు. మొదటి అంతస్తులో మున్సిపల్ అనుమతి లేకుండా మూడు మడిగెల షెడ్ ఎందుకు వేశారని ప్రశ్నించారు.టీఎస్ బిపాస్ లో మున్సిపల్ అనుమతి తీసుకొని నిర్మించాలని చెప్పారు. అదేవిధంగా గ్రౌండ్ ఫ్లోర్ లో మడిగెల ఎదుట రోడ్డును ఆక్రమించి వేసిన షెడ్డును పరిశీలించారు. అనుమతిలేని ఈ షెడ్లను తొలగించాలని ఆయన చెప్పారు. అనుమతి లేకుండా రోడ్డుపై మడిగె ల ముందు వేసిన షెడ్డును తొలగించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనుమతి లేని మొదటి అంతస్తులోని షెడ్ ను సైతం తొలగించాలని చెప్పారు. అనుమతి లేనివాటిని తొలగించినట్లయితేమున్సిపల్ యాక్ట్ప్రకారం చర్యలు చేపడతామన్నారు.

## నలందలో ఘనంగా బాలల దినోత్సవం



**ఆర్మూర్,నవంబర్ 13(జనంసాక్షి):**పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిపారు.ఈ వేడుకను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన,చిత్రలేఖన పోటీలను నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్ బహుమతులను ప్రధానం చేశారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ బాలల దినోత్సవం విశిష్టతను,చాచా నెహ్రూ గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. విద్యార్థులకు నైతిక విలువలతో పాటు,ఆధ్యాత్మిక విలువలను ఎలా పెంపొందించు కోవాలో చెప్పారు. విద్యార్థుల ఆటపాటలు అందరినీ ఎంతగ్నానోఆకర్షించాయి.పాఠశాల ఉపాధ్యాయ బృందం పిల్లలందరికీ బాలల దినోత్సవశుభాకాంక్షలుతెలిపారు.ఈకార్యక్రమంలో పాఠశాలసిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులను పరిశీలించిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం ఎల్లారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న నల్లమల లక్ష్మీరాజయ్య అనే లబ్ధిదారుని ఇంటిని జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు.ఈసందర్భంగా లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వం గృహరహిత పేదల సంక్షేమార్థం అందిస్తున్న ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణంలో నాణ్యతను కాపాడుతూ, నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని సూచించారు.అధికారులు,ఇంజనీర్లు, అధికారులు, సిబ్బంది లబ్ధిదారులతో సమన్వయం సాధించి పనుల పురోగతిని క్రమం తప్పకుండా పరిశీలించాలని ఆయన ఆదేశించారు.ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్, ఇసుక, ఇటుకలు వంటి సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏమైన ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు.గ్రామాల్లో ఇంకా అర్హులైన లబ్ధిదారుల గుర్తించి మార్కవుట్ పనులు ప్రారంభించాలని తెలిపారు.ఈ సందర్భంగా లబ్ధిదారుడు , గ్రామస్తులు చాలా ఆనందం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలుపుతూ గ్రామంలో చేపట్టే ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశం నకు తమరు కచ్చితంగా రావాలని కలెక్టర్ ను కోరగా గృహప్రవేశానికి తప్పకుండా వస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కలభైరవస్వామి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మదన్ మోహన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి)**రామారెడ్డి మండల కేంద్రంలో జరిగిన శ్రీ కలభైరవస్వామి జన్మదిన వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హాజరైన భక్తులతో కలిసి ఎమ్మెల్యే ఇస్సన్నపల్లి మరియు రామారెడ్డి వీధుల్లో నిర్వహించిన రథయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు, అగ్ని గుండాల కార్యక్రమం లో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనం పొందిన ఎమ్మెల్యే భక్తులతో కలిసి కాలభైరవ స్వామి భజన కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామారెడ్డి పట్టణంలోని కలభైరవస్వామి ఆలయం అత్యంత పవిత్రమైనది, ప్రసిద్ధి గాంచినది. ఈ ఆలయాన్ని 'దక్షిణ కాశీ' గా అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తాను అని అన్నారు. ప్రముఖులు, సినీ తారలు, రాజకీయ నాయకులు కూడా ఇక్కడకు వచ్చి స్వామివారి ఆశీస్సులు అందుకుంటారని అన్నారు..నేను స్వయంగా రామారెడ్డి వాడినే. నా చిన్ననాటి జ్ఞాపకాలు అంతా కలభైరవస్వామి ఆలయంతో ముడిపడి ఉన్నాయి. చిన్నప్పటి నుండి ఉత్సవాలను చూస్తూ, వాటిలో పాల్గొంటూ పెరిగాను. ఈ ఆలయ అభివృద్ధి కోసంనా కృషి నిరంతరం కొనసాగుతుందని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు.

## చల్లూరు పాఠశాలను సందర్శించిన విద్యాకమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి



**వీణవంక నవంబర్ 13 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి గురువారం రోజున సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల పరిస్థితులను, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాలలోని కార్యక్రమాలు చల్లూరు టాక్స్,లిటరరీ లాంథన్, ఇంటర్నేషనల్ ప్లాట్ ఫాంపై విద్యార్థి ఇచ్చిన స్పీచ్ వివరాలు తెలుసుకొని ఇంగ్లీష్ లైబ్రరీని పరిశీలించారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని విద్యావిధానం,చేపడుతున్న కార్యక్రమాలపై పరిశీలించి ఆరాతీశారు.పాఠశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపట్ల హర్షం వ్యక్తం చేశారు.మధ్యాహ్న భోజన సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు తెల్సుకున్నారు.పాఠశాలను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేద్దామని ఈ సందర్భంగా విద్యా కమీషన్ చైర్మన్ ఆకునూరి మురళి అన్నారు.ఈ కార్యక్రమంలో అశ్వినీ తానాజీ వాంఖడే,డీఈఓ శ్రీరాం మొండయ్య,క్వాలిటీ కో ఆర్డినేటర్ అశోక్ రెడ్డి,ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్,డీసీఈబీ సెక్రటరీ భగవంతయ్య,వీణవంక తహసీల్దార్ అనుపమరావు,ఎంఈఓ శోభారాణి, ఎంపీఓ సురేందర్,చల్లూరు హెచ్ఎం.సంపత్ కుమారచారి, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ధర్మపోరాట దీక్షకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు మద్దతు

మంథని, (జనంసాక్షి) : బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42శాతం రిజర్వేషన్లు పెంచడానికి పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్ చేర్చాలనే డిమాండ్‌తో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో బీసీ జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన బీసీల ధర్మ పోరాట దీక్షకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మద్దతు తెలిపారు. గురువారం దీక్షా శిభిరాన్ని సందర్శించి సంఘీబావం ప్రకటించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్‌ల అమలులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోబూచులాట ఆడుతున్నాయని, బీసీల విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రిజర్వేషన్‌లు కల్పించే వరకు పోరాటం ఆగదని ఆయన ఈసందర్భంగా స్పష్టం చేశారు,



# మృతుని నేత్రాలు సజీవం

**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 13 (జనంసాక్షి) :** పట్టణములో నివసించే బండారి శ్రీనివాస్ (41) మృతుని నేత్రాలు సజీవమని ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. బుధవారం పెళ్లి రోజు ఆత్మహత్య చేసుకోగా అత్యంత విషాదంలో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. శ్రీనివాస్ నేత్రాలను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చౌడవరపు లింగమూర్తికి తెలుపగా పుట్టెడు దుఃఖంలో కూడా స్పందించి గురువారం శ్రీనివాస్ నేత్రాలను దానం చేయడానికి అతని భార్య స్వర్ణలత, తల్లి నాగమణి, కొడుకులు నాగ సుప్రీత్, శివసాకేత్, బావమరిది వోడ్నాల రాజేంద్ర ప్రసాద్‌లు ముందుకు రావడంతో శ్రీనివాస్ నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ సేకరించి హైదరాబాదుకు తరలించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్ కుల బంధువులు పాల్గొని నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించారు. విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి అతని నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్‌లు అభినందించారు.



02: నేత్రాలను దానం చేసిన మృతుని ఫైల్ ఫోటో

## బొగ్గు ఉత్పత్తి చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలి



### ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య

యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 13 (జనంసాక్షి) : బొగ్గు ఉత్పత్తి చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఉద్యోగులకు సూచించారు. గురువారం జీఎం కార్యాలయంలో బొగ్గు నాణ్యత వారోత్సవాల కార్యక్రమంలో ఆయన పాల్గొని జెండా ఎగురవేసి, బొగ్గు నాణ్యత ప్రతిజ్ఞ ఉద్యోగులతో కలిసి చేసి మాట్లాడారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయకపోతే పోటీ రంగంలో నిలబడడం కష్టతరమని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఉద్యోగులను, అధికారులను కోరా రు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి చేయడంలో ఆర్జీ-2 ఏరియా సింగరేణి సంస్థలోనే రెండవ స్థానంలో నిలవడం సంతోషక రమైన విషయమన్నారు. వచ్చే సంవత్సరం మొదటి స్థానం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచి నాయకులు జిగురు రవీందర్, ఎస్ఓటుజీ ఎం రాముడు, ఏజీఎం (ప) పీ. అరవింద్ రావు, ఐటీ డీజీఎంచంద్రశేఖర్, డీజీఎం (ఇఅండ్ఎం) వెంకటరామిరెడ్డి, డీజీఎం (ఫైనాన్స్) రామచంద్ర, క్వాలిటీ మేనేజర్ సుభాష్, ఎస్టేట్స్ ఆఫీసర్ సునీత, డీవైపీఎంలు వేణుగోపాల్, వంశీధర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్. సాధన్, ఐటీ మేనేజర్ అశ్విని, సిబ్బంది పాల్గొన్నారు.

## 16న తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపెల్లి జిల్లా కమిటీకి ఎన్నికలు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపెల్లి జిల్లా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈనెల 16న నిర్వహించడం జరుగుతుందని ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, జిల్లా ఎన్నికల అధికారి చిలుక శ్రీనివాస్ గురువారం చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం పెద్దపెల్లి జిల్లాలో సభ్యత్వం తీసుకున్న కేంద్ర, రాష్ట్ర, పబ్లిక్ సెక్టార్ సంస్థల పద్మశాలి ఉద్యోగులు ఈనెల 16 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు జిల్లాలోని రామగిరి మండల కేంద్రం (మంథని-పెద్దపల్లి-గోదావరిఖని కూడలి) సెంటినరీ కాలనీలోని శ్రీపాద భవన్ ఆవరణలో జరిగే జిల్లా కమిటీ ఎన్నికలకు సభ్యులందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు 23 మంది కార్యవర్గ కార్యవర్గం ఎన్నిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## శిధిలావస్థలో ఉన్న కమాన్ పూర్ బస్టాండ్ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ జిల్లా మండల కేంద్రంలోని బస్టాండ్ శిథిలావస్థ స్థితిలో ఉన్నందున నూతన బస్టాండ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రంథాలయ పక్క భవన నిర్మాణం కొరకు కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబును అన్వర్ కోరారు. హైస్కూల్ నుండి పాత ఎమ్మార్వో ఆఫీస్ వరకు సిసి రోడ్ నిర్మాణాల కొరకు, పాత ఎమ్మార్వో ఆఫీస్ నుండి కోలేటి రమేష్ ఇంటి వరకు ఉన్న సిసి రోడ్ నిర్మాణం కొరకు, మల్యాల నారాయణ ఇంటి నుండి కబ్రస్తను వరకు, హనుమాన్ టెంపుల్ నుండి కబ్రస్తను వరకు, పోలీస్ స్టేషన్ నుండి ముఖిద్ ఇంటి వరకు, ముస్తాక్ ఇంటి నుండి సినిమా థియేటర్ వరకు, ఆర్ అండ్ బి రోడ్ నుండి మట్ట శంకర్ ఇంటి వరకు సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబును మండల పార్టీ అధ్యక్షులు అన్వర్ వినతి పత్రంలో కోరారు.

# ఓసీపీ-3 ప్రాజెక్టుకు నిర్దేశించిన ఉత్పత్తిని సాధించేలా కృషి చేయాలి

**○సంస్థ డైరెక్టర్ ఎల్‌వీ సూర్యనారాయణ ○ఏరియా ను సందర్శించిన డైరెక్టర్ ఆపరేషన్స్**




**యైటింక్లయిన్ కాలనీ నవంబర్ 13 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టుకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని, ఓబీని సాధించేలా కృషి చేయాలని సంస్థ డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్‌వీ సూర్యనారాయణ అధికారులకు, ప్రైవేటు ఓబీ కాంట్రాక్టర్స్‌కి సూచించారు. గురువారం ఆర్జీ-2 ఏరియా జీఎం బండి వెంకటయ్యతో కలిసి సీహెచ్‌పీ ఆర్‌వీఆర్, ఓసీపీ-3 వ్యూపాయింట్ ద్వారా పనులను పరిశీలించి మాట్లాడారు. ప్రాజెక్టులోని యంత్రాల మరమ్మత్తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సరియైన సమయంలో మర్మత్తులు చేసేలా చూడాలన్నారు, అలాగే ఉద్యోగులందరు విధులు నిర్వహించే సమయంలో రక్షణ సూత్రాలు పాటించేలా, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతా, ఓబీ పై పీఓ కార్యాలయంలో ఆయన అధికారులతో సమావేశమై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రాజెక్టుకు నిర్దేశించిన ఉత్పత్తితోపాటు ఓబీని సకాలంలో తీయాలని ఆదేశించారు. ఆయన వెంటనఎస్ ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహెర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ మేనెజర్ భరత్ కుమార్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్‌లు ఉన్నారు.

# బొమ్మనపల్లి రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా తాడ వాసుదేవ రెడ్డి ఎన్నిక..

**కార్యదర్శిగా కానుగంటి సత్యంరెడ్డి,కోశాధికారిగా బడుకోలు దేవేందర్ రెడ్డి**







**చిగురుమామిడి నవంబర్ 13(జనంసాక్షి):** రెడ్డి సంక్షేమ సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన రెడ్డి సంఘం కమిటీ సభ్యులు తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి రెడ్డి సంఘం నూతన కమిటీని గురువారం ఎన్ను కున్నారు. గౌరవ అధ్యక్షులుగా తాడ రాం చంద్రా ఒడ్డి, అధ్యక్షులుగా తాడ వాసు దేవ రెడ్డి, కార్య దర్శిగా కానుగంటి సత్యనారాయణ రెడ్డి, కోశాధి కారిగా బడుకోలు దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా మడమడకల రాజిరెడ్డి,సహాయ కార్యదర్శిగా ఇనుకొండ శ్రీనివాస్ రెడ్డితోపాటు కార్యవర్గ సభ్యులుగా నిమ్మ రమాకాంత్ రెడ్డి,తాడ ఈశ్వర్ రెడ్డి,గాజుల ఆనంద రెడ్డి,సిర్ర రాజి రెడ్డి,ఉప్పుల సదానందం,సంపత్ శ్రీనివాస రెడ్డి,కాయిత రాజి రెడ్డి,నిమ్మ రమణారెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న రెడ్డి సంఘం కుటుంబ సభ్యులందరికీ వారు ధన్యవాదాలు తెలిపారు. ఎవరికి ఎలాంటి ఆపద ఉన్న ఐక్యంగా అండగా నిలుస్తామని చెప్పారు.

# బాలల బంగారు భవిష్యత్తుకు బడిలోనే బీజాలు

**○ ఆల్ఫోర్స్ లో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలు ○ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**





**సుల్తానాబాద్, నవంబర్ 13 (జనంసాక్షి) :** నిష్ణాతులైన అధ్యాపకులచే అత్యున్నత బోధన ద్వారా బాలల భవిష్యత్తుకు బడిలోనే బీజాలు ఏర్పడతాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గురువారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు బాలల దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా విద్యార్థులచే నిర్వహించారు. ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని, మంచి క్రమశిక్షణతో ఉన్నతమైన చదువు లు చదువుకొని తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు గురువులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకర్షించాయి. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయంలో అన్నదానం

**సుల్తానాబాద్,నవంబర్ 13(జనంసాక్షి) :** కార్తీక మాసం చివరి గురువారాన్ని, పురస్కరిం చు కొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గాంధీనగర్ కుచెందిన ఏళ్లే సమ్మయ్య సరోజన వారి కుటుంబ సభ్యుల , సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నిర్వాహ కమిటీ సభ్యులు జూలూరీ అశోక్, ఎల్లంకి వైకుంఠం, సిరిపురం రమేష్,రాజేశం దంపతులు, తుమ్మ రాజ్ కుమార్ ,శెట్టి శ్రీనివాస్ రవి, కాంట్రాక్టర్, కంటి భూమయ్య, ధర్మేందర్, సురేష్, సాయి బాబా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి వైద్య సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాం..

**- సీనియర్ స్టాఫ్‌కు ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్‌లు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకారం..**

**- గుర్తింపు సంఘం అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య..**



గోదావరిఖని, జనంసాక్షి :
సింగరేణి వ్యాప్తంగా ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటియుసి కృషి చేస్తుందని,ఏరియా హాస్పిటల్స్‌లో ఏ-వన్ గ్రేడ్‌లో పని చేస్తున్న 86 మంది ఉద్యోగులకు ఎగ్జిక్యూటివ్‌లుగా ఈవన్ గ్రేడ్ ప్రమోషన్‌లు ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరిం చిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటి యుసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘంగా ఏఐటియుసి గెలిచిన తరువాత గత ఆరేడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలను ఒక్కటొక్కటిగా స్ట్రక్చర్ సమావేశాల్లో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సింగరేణి లో పని చేస్తున్న మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్,సూపర్ వైజర్‌లు అండర్ గ్రౌండ్‌లో మెడికల్ అన్‌ఫిట్ ఐన వారికి గత గుర్తింపు సంఘం హయాంలో సూటబుల్ జాబ్ ఇవ్వకుండా సర్ఫేస్ జనరల్ మజ్దూర్‌గా ఇచ్చారని, ఏఐటియుసి వీరందరికీ ఇటీవలే జరిగిన స్ట్రక్చర్ సమావేశాల్లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్ చేయడం వల్ల యాజమాన్యం అంగీరించి సర్ఫేస్‌లో కూడా సేమ్ జాబ్ ఇచ్చేందుకు ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలిపారు. కార్మికుల హక్కుల సాధన కోసం,సంస్థ పరిరక్షణ కోసం ఏఐటియుసి నిరంతరం కృషి చేస్తూ ఉంటే కొన్ని కార్మిక సంఘాలు కార్మికులను తప్పు దోవ పట్టిస్తూ ఏఐటియుసిని విమర్శించడమే పనిగా పెట్టుకొని పబ్బం గడుపుకుంటున్నారని, అటువంటి వారి మాటలు కార్మికులు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. సింగరేణి వ్యాప్తంగా ఏరియా హాస్పిటల్ లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా హాస్పిటల్‌లో పనిచేస్తున్న వైద్య సిబ్బంది తమ సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ సీతారామయ్యకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతం గోవర్ధన్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం,నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, దాసరి అనిల్, వేముల అశోక్, విజయలక్ష్మి, సంతోష్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

# బక్కి వెంకటయ్య ఎన్టిపిసి గెస్ట్ హౌస్ కు రాక

**○ సమస్యల కోసం విజ్ఞప్తి చేయాలి: సంకె నపల్లి లక్ష్మయ్య**



**సుల్తానాబాద్,నవంబర్ 13(జనంసాక్షి) :** ఈనెల 17న రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఉదయం 9 గంటలకు ఎస్సీ ఎస్టీ కమిషన్ బృందంతో ఎన్ టి పి సి గెస్ట్ హౌస్ కు రానున్నట్లు దళిత సంఘాల నేత మాజీ ఎంపిటిసి సభ్యులు సంకనపల్లి లక్ష్మణ్ తెలిపారు. ఎస్సీ ఎస్టీల సమస్యలు ఏమైనా ఉంటే 17న ఉదయం 9 గంటల నుండి,4 గంటల వరకు వివిధ సమస్యలపై విజ్ఞప్తులను స్వీకరిస్తారని పేర్కొన్నారు. దేవాలయాలలో దళితుల పట్ల వివక్ష చూపడం, పోలీస్ స్టేషన్లో ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయకపోవడం, ఎస్సీ ఎస్టీలపై దాడులు జరిగిన న్యాయం జరగకపోవడం, ఎస్సీ ఎస్టీ మహిళలపై, విద్యార్థినులపై, ఎస్సీ ఎస్టీ మైనర్ బాలికలపై లైంగిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడడం, ఎస్సీ ఎస్టీలను గ్రామాలలో అవమానపరచడం, రెండు గ్లాసుల పద్ధతి, ఎస్సీ ఎస్టీల భూములను దా ం్జ న ్య ం గా ఆ క్ర విం ం చ ు కొ ని దాడులకు పాల్పడడం, ఎస్సీ, ఎస్టీలను వెలివేయడం, ఎస్సీ ఎస్టీలకు రూమ్ రెంట్లను ఇవ్వడంలో వివక్ష చూపుతూ ఎస్సీలకు కిరాయి ఇవ్వమని బహిరంగంగా బోర్డులు పెట్టడం, ఎస్సీ ఎస్టీ విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో ఇబ్బందులకు గురి చేయడం, ఎస్సీ ఎస్టీలను బావిల వద్దకు కానీ, నల్లాల వద్దకు కానీ వస్తే నీళ్లు పట్టనివ్వకపోవడం, ఎస్సీ ఎస్టీలను ఫోన్లో కులం పేరు పెట్టి తిట్టడం, ఇంకా పలు సందర్భాలలో ఎస్సీలకు అవమానం జరిగితే అన్నిటిపై దరఖాస్తు చేసుకోవచ్చని, సంకెనపల్లి లక్ష్మణ్ పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ ఎస్టీలు వారి సమస్యలను కమిషన్ చైర్మన్కు సమర్పించుకోవాలని సూచించారు.

# బిచ్కుంద సోయ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర కేంద్ర బృందం

**బిచ్కుంద నవంబర్ 13 (జనంసాక్షి) :**కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మున్సిపాలిటీ సోయాబీన్ కొనుగోలు కేంద్రంని గురువారం నాడు ఎన్ సిసి ఎఫ్ అధికారులు, జిల్లా అధికారులు, మార్క్‌ఫెడ్ అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎకరానికి 10 క్వింటాళ్ల సోయాబీన్ కొనుగోలు చేయాలని రైతులు కోరినా ససేమిరా అంటూ ఎకరానికి 7.5 క్వింటాళ్ల సోయాబీన్ కొనుగోలు చేస్తామని అధికారులు తెలిపారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు సోయాబీన్ కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సేవలు, తూకం రేట్ల విషయాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం యార్డులో నిల్వ ఉంచిన సోయాబీన్ పంటను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు రైతుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి, వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కొనుగోలు కేంద్రంలో సదుపాయాలను మరింత మెరుగుపరచాలని, తూకం యంత్రాలు,వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు ఎటువంటి మోసపూరిత చర్యలకు గురికాకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ సిసి ఆఫ్ స్టేట్ ఆఫీసర్ రవిచంద్ర, దువ్వా వినయ్,మహనమ, ఎన్ సి ఆఫ్ ఎల్ సర్వేయర్ మహేష్, మార్క్‌ఫెడ్ డియం శశిధర్ రెడ్డి, మార్క్‌ఫెడ్ మార్కెటింగ్ ఆఫీసర్ చందు, నాల్చర్ శ్రీనివాస్, బాలాజీ, కాంగ్రెస్ డెలిగేట్ విఠల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దర్పల్ గంగాధర్, సంఘ కార్యదర్శి శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## దుబాయ్ చనిపోయిన మృతదేహాన్ని స్వగ్రామానికి పంపేందుకు సహకరించిన తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి



**మల్లాపూర్, నవంబర్13 (జనంసాక్షి)**
మల్లాపూరం మండలం, వాల్గొండ తాండా నివాసి లాకావత్ రమేష్ (42) యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌ని షార్జాలో అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు.గత ఐదు సంవత్సరాలుగా దుబాయ్-షార్జాలో పనిచేస్తున్న రమేష్ అనే వ్యక్తి ఆనరోగ్య సమస్యల కారణంగా స్వగ్రామం తిరిగి వచ్చి, సుమారు ఒక సంవత్సరం క్రితం తన కుమార్తె వివాహం చేసి అలాగే అనారోగ్య కారణాల వల్ల అప్పులు కావడంతో రమేష్, తిరుగు ప్రయాణం అయ్యి దుబాయ్లోని ఒక కంపెనీలో పనిచేస్తున్నరూ, గత కొద్దికాలంగా అస్వస్థతతో బాధపడుతున్న రమేష్ బుధవారం తెల్లవారు జామున పనిలో బిజీగా ఉన్న సమయంలో, అకస్మాత్తుగా గుండెపోటుతో అక్కడికక్కడే మృతి చెందారు. బీద కుటుంబం అయినా మృత రమేష్ కు భార్య పద్మ, కుమారుడు హర్షిత్, కుమార్తె వసంత అనే ఇద్దరు పిల్లలుమృతిడు రమేష్ పార్థివ దేహాన్ని వారి స్వగ్రామానికి తరలించేందుకు వారి గ్రామస్తులైన నరేష్ మరియు గడ్డం మల్లారెడ్డి ద్వారా ఇట్టి విషయం తెలుసుకున్న తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య మరియు యుఎఇ (దుబాయ్) శాఖ అధ్యక్షులు ఏరుకల ఎరుకల రాజుగౌడ్ పూర్తి బాధ్యత తీసుకున్నారు వారి వివరాల ప్రకారం మృతుడు కంపెనీ %ఖఎంఏశీఅఎఅస్ర% కేసు వేశారు కల్లివెల్లి అయి ప్రయివేటు వర్క్ చేస్తున్నాడన్న నెపంతో వారి కంపెనీ ఎటువంటి బాధ్యత తీసుకోక పోగా మృతుని పూర్తి బాధ్యత తీసుకుని అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తి చేసి, ఇండియన్ ఎంబసీ సమన్వయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. వారి ప్రయత్నాల ఫలితంగా, ఈ రోజు రమేష్ గారి పార్థివ దేహన్నీ ఉచితంగా ఇండియన్ ఎంబసీ వారి సహాయ సహకారాలతో అతని స్వస్థలానికి పంపడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో పూర్తి సహాయం సహకారం అందించిన భారత కాన్సులేట్ దుబాయ్, ఇండియన్ అసోసియేషన్ షార్జా, షార్జా %�డ% దుబాయ్ పోలీస్ శాఖ, కువైట్ హాస్పిటల్ షార్జా వారికి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మృతుని బంధువులు దుబాయ్ వున్న ఇస్లావత్ నరేష్, గూగులవత్ రాజేష్, బాణావత్ అరవింద్ లు ఎక్కలదివి గంగన్న మరియు యండి రఫీ మచ్చ నవీన్ గూగులవత్ వసంత్ భూక్యా గణేష్ అవసరమైన డాక్యుమెంట్ పేపర్లు అందించడంలో చేసిన సహకారానికి సమితి కృతజ్ఞతలు తెలియజేసారు.అలాగే బాధితునీ బాడీని తన స్వగ్రామం చేర్చేందుకు హైదరాబాద్ ఎయిర్పోర్ట్ నుండి ప్రభుత్వం ద్వారా ఎన్నారై డిపార్ట్మెంట్ శ్రీనివాస్ రెడ్డి మరియు మంద భీంరెడ్డి వారి ద్వారా ఉచిత అంబులెన్స్ ను ఏర్పాటు చేయించడం జరిగింది అని భూమయ్య అన్నారు తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని మనవి చేసుకుంటూ, మృతుడి ఆకస్మిక మరణం కారణంగా తెలంగాణ ప్రభుత్వం తక్షణ సహాయం 5 లక్షల (ఎక్స్-గ్రేషియా) ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించాలని కోరడం జరిగింది. ఈ కష్ట సమయంలో కుటుంబానికి ఇది ఒక సహాయంగా ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య యూఏఈ దుబాయ్ అధ్యక్షులు ఎరుకల రాజు గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ అలీం మరియు బార్ దుబాయ్ కోఆర్డినేటర్ కుమారపు రమేష్, మోహన్ లు పాల్గొన్నారు.




## ఘనంగా గోదావరికి మహా హారతి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక శ్రీసమ్మక్క-సారలమ్మ జాతర స్థలంలో గోదావరి నదీమతల్లికి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మొదటగా పరమశివుని అభిషేకం.. నది పూజా కార్యక్రమాల అనంతరం గోదావరి తల్లిని పులకరింపచేసేలా కూచిపూడి..భరతనాట్య నృత్యాలతో..వైవిధ్యభరితంగా వివిధ రకాల హారతులను వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య వందలాదిమంది భక్తులతో మహా హారతి కన్నుల పండువగా నిర్వహించారు.ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ..గోదావరి సామాజిక ఆధ్యాత్మిక,ఆర్థిక ప్రగతికి తోడ్పాటునందించడం..పూర్వం విద్యాలయాలతో వైబావోపేతంగా విలసిల్లిన ప్రాంతమని, నదీతీరాలు, ఋషులు, మహర్షులు తపస్సు నాచరించిన ప్రాంతామని,తపస్సు నాచరించిన సీతారామచంద్రుల వారు వనవాస సమయంలో సీతా లక్ష్మణ సమేతంగా ఈ ప్రాంతంలో పర్యటించిన పుణ్యభూమి అన్నారు.నదితీర ప్రాంతంలోని ప్రాచీన దేవలయాలను అభివృద్ధిలోకి తీసుకురావాలని సత్సంకల్పంతో గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని తెలంగాణలో 2012లో ప్రారంభించి ఇప్పటివరకు నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నామని సకల జీవకోటికి జీవనాధారమైన నదీ జలాలను కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని ఆయన అన్నారు.డాక్టర్ లక్ష్మీవాణి మాట్లాడుతూ ఈ విధమైన ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా హిందువులందరినీ ఏకీకృతం చేయవచ్చునని..హిందువుల ఐక్యత దేశ రక్షణకు అత్యంత అవసరమని, ఇలాంటి వేదికల ద్వారా అందరం ఒకచోట కలవడం సంఘటితశక్తిని ప్రతిబింబం చేస్తుందన్నారు. అనంతరం వేద పండిత బ్రాహ్మణోత్తముల వేదమంత్రోచ్ఛరణలచే భక్తుల కరతాల ధ్వనుల మధ్య నది మా తల్లికి కుంభహారతి, నక్షత్ర హారతి, కర్పూర హారతి, ధూప హారతి ఇచ్చారు.కూచిపూడి నృత్య కళాకారుణి ఉజ్వల శిష్య బృందం సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి.చార్టెడ్ అకౌంటెంట్ సత్యనారాయణ గౌడ్, మోతిపాటి ఆనంద్, డాక్టర్ లక్ష్మీవాణి,డాక్టర్ రమ్య,చిరంజీవి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకాగా హారతి ఉత్సవ సమితి ప్రతినిధులు తాటిపల్లి వెంకన్న, పల్లెర్ల చంద్రమౌళి, గందెశ్రీ భవాని, వీరేశం, గుండా మంజుల, అంశాల వీరేశం, తనుకు మంజుల, నగునూరి అంజలి, గుండా రమేష్, శైలజ, మంగళ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్ల దోపిడీని అరికట్టాలి

**రైతుల నుండి తరుగు పేరుతో కొట్టేసిన ధాన్యం మొత్తాన్ని రికవరీ చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో రైస్ మిల్లర్లు దోపిడీని అరికట్టాలని దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్లలో కొందరు అన్నదాతలను నిలువునా దోపిడీ చేస్తున్నారని, వారి దోపిడిని వెంటనే అరికట్టాలని, డిమాండ్ చేశారు. వరి ధాన్యం కొనుగోలు సెంటర్లనుండి అదనంగా కొందరు రైస్ మిల్లు యజమానులు 5 నుండి 8 కిలోల వరకు రైతులు నుండి తరుగు పేరుతో రైస్ మిల్లర్లు సోమ్ము చేసుకుంటున్నారని, సెంటర్ నిర్వాహకులకు సైతం రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అలాంటి రైస్ మిల్లులపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి అవినీతికి పాల్పడుతున్న రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని సెంటర్ కు సంబంధం లేకుండా నేరుగా తక్కువ ధరకు రైతుల నుండి కొనుగోలు చేస్తున్న రైస్ మిల్లులపై అధికారులు చర్యలు తీసుకోవాలని గన్ని సంచులు ఇవ్వకుండా రైతులను నష్టపరుస్తున్నారని గన్ని సంచుల ఇవ్వకుండా కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారు ఇలాంటి రైస్ మిల్లర్లు వారి నుండి రికవరీ చేయాలని తేమ శాతంతో నిమిత్తం లేకుండా కొనుగోలు వేగవంతం చేయాలని బోనస్ నిధులు వెంటనే విడుదల చేయాలని ఆరు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు బోనస్ డబ్బులు బోనస్ డబ్బులు ఇంకా జమ చేయలేదని వెంటనే వాటిని జమ చేయాలని డిమాండ్ చేశారు. రైస్ మిల్లర్ల దోపిడి పై త్వరలో జిల్లా కలెక్టర్ దృష్టికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్, పాల్గొన్నారు.






## పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ..

**పి ఎస్ కే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొనగంటి సాత్విక్..**

**జమ్మికుంట, నవంబర్ 13 (జనం సాక్షి):**
చదువు ప్రతి ఒక్కరి హక్కు అని ప్రాథమిక దశ నుండే మంచి క్రమశిక్షణతో విద్యార్థులు చదువుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని పిఎస్ కె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొనగంటి సాత్విక్ పటేల్ అన్నారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామం నందు గల మండల ప్రాథమిక పాఠశాలలో పొనగంటి పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు పి ఎస్ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ ఎస్ఐ సతీష్,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (జనం సాక్షి)**
గురువారం ఐడిఓసి హాల్లో మహిళాభివృద్ధి శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ పనితీరును జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో అంగన్వాడి కేంద్రాల పనితీరు, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, ఆరోగ్య పరీక్షలు, సామ్ మామ్ లేని అంగన్వాడి కేంద్రాల పరిస్థితులపై కలెక్టర్ అధికారులు నుండి వివరాలు తెలుసుకున్నారు.అంగన్వాడి కేంద్రాలలో ఇంకా పూర్తికాని త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వసతులు వంటి మౌలిక సదుపాయాలపై లైన్ డిపార్ట్మెంట్ అధికారులను ప్రశ్నించి, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాలను తక్షణమే పూర్తిచేయాలని సూచించారు.గత మూడు నెలలుగా జిల్లాలోని సిడిపిఓలు మరియు సూపర్వైజర్ల తనిఖీల సంఖ్య తక్కువగా ఉన్న వారిపై వివరణ కోరారు.ప్రభుత్వ వృద్ధాశ్రమం ప్రారంభోత్సవం సంబంధిత ఏర్పాట్లను, దానికి వెళ్లే దారి పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఐసిపిఎస్ అధికారులు చేపడుతున్న రిస్క్ ఆపరేషన్లు, 1098 సేవల పనితీరును,సఖి కేంద్రం కార్యకలాపాలను సమీక్షించారు. సఖి కేంద్రం సిబ్బంది పనితీరుపై సమగ్ర సమీక్ష చేపట్టి, మరింత మెరుగుపరచాలని సూచించారు.అలాగే పోషణ ట్రాకర్‌లోని ఎఫ్ ఆర్ ఎస్, ఏపీఏఏఆర్ వంటి మంచి అంశాలపై సమీక్ష జరిపి, వాటిని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అంగన్వాడి చిన్నారులకు ఆధార్ నమోదు కోసం ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఈడీఎం ను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశం లో సంబంధిత అధికారులు, డి డబ్ల్యుఒ, సీడీపీఓ, సోపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.